నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 11.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 107 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## కాంగ్రెస్‌ను మోయలేం

ఆ పార్టీతో నష్టమే తప్ప లాభం లేదు.. ఇండియా కూటమి పార్టీల అభిప్రాయం › 2

కశ్మీర్‌లో కాంగ్రెస్‌కు షాక్

సొంతంగానే ఎన్సీ సర్కార్




రావి ప్రాజెక్టు పూర్తయ్యాక ఇలా మారుతుందంటూ విడుదల చేసిన గ్రాఫిక్ చిత్రం

కరివేపాక్ మాడల్




రివర్ ఫ్రంట్ కోసం రూ.15 వేల కోట్లు ఖర్చయినా.. ఏమాత్రం మారని రావి నది తీరం

# మూసీకి హార్ట్ స్ట్రోకేనా?

## వివాదాస్పద సంస్థకే రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు

మూసీ మజిలీ కథలు -4

ఎల్-1ను కాదని మెయిన్‌హార్ట్‌కే కన్సల్టెన్సీ బాధ్యత

రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలపై ఆరోపణల వెల్లువ

భారత్‌తోపాటు విదేశాల్లోనూ మెయిన్‌హార్ట్‌పై కేసులు

మధ్యలోనే ఆగిన పలు ప్రాజెక్టులు! నిధులు పక్కదారి!

మూసీ సుందరీకరణ మాస్టర్‌ప్లాన్ తయారీ కన్సల్టెన్సీ బాధ్యతలను దేశ, విదేశాల్లోని ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ కంపెనీలను కాదనుకొని మరీ వివాదాలకు కేరాఫ్‌గా నిలిచిన సింగపూర్‌కు చెందిన 'మెయిన్‌హార్ట్' కంపెనీకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను ఆశించే ఆ కంపెనీకి ఈ ప్రాజెక్టు బాధ్యతలను సర్కారు అప్పగించిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎల్-1 కంపెనీని కాదని 'మెయిన్‌హార్ట్'కు మూసీ ప్రాజెక్టును అప్పగించడం, ప్రాజెక్టు అంచనా వ్యయం ఏకంగా మూడు రెట్లు పెరిగిపోవడం, మెయిన్‌హార్ట్ కంపెనీపై దేశ విదేశాల్లో వివిధ కేసులు నమోదైనా.. సర్కారు వాటన్నింటినీ పట్టించుకోకపోవడం.. వెరసి ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నది. › 2

### థేమ్స్ మాడల్ కాదు.. రావి మాడల్!

- పాక్‌లో ప్రాజెక్టును నడిమిట్ల ముంచింది మెయిన్ హార్టే!
- ప్రాజెక్టు కన్సల్టెన్సీకి దక్కడంలో కంపెనీ డైరెక్టర్ పాత్ర!
- ప్రాజెక్టు వ్యయం ఏకంగా 2.5 లక్షల కోట్లకు పెంపు › 2
- 15 వేల కోట్లు ఖర్చు పెట్టించి ఆ తర్వాత హ్యాండ్సప్
- స్కాముల ఆరోపణలు.. కేసులు

### పేదల ఇండ్లు కూల్చడమే ప్రాధాన్యమా?



సంక్షేమం దెబ్బ తినకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత › 13

ఇండ్లు కూల్చడానికి ముందు ప్రత్యామ్నాయం చూపాలి

హైదరాబాద్‌లో రోడ్లు బాగాలేవు, ట్రాఫిక్ అస్తవ్యస్తమైంది

నగరంలో ప్రతి ఇంట్లో చికున్ గున్యా, డెంగీ బాధితులు

బాధ్యతల్లో ఉన్నోళ్లు ఇంగిత జ్ఞానంతో మాట్లాడాలి: జేపీ

# హైదరాబాద్ 'జెట్ స్పీడ్'



## వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐదో గ్లోబల్ సిటీ

ప్రపంచంలోని 224 నగరాలను దాటి 5వ ర్యాంకు

ప్రఖ్యాత రియల్టీ సంస్థ సావిల్స్-2023 నివేదిక వెల్లడి

ఇలాగే కొనసాగితే 2033నాటికి వరల్డ్ నం.1 స్థాయికి

కేసీఆర్ హయాంలో జరిగిన ఆర్థికాభివృద్ధి ఫలితమిది

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలతో బ్రాండ్ ఇమేజ్‌కు మసక

కూల్చివేతలతో ఇండ్ల అమ్మకాలు 42% పతనం: పాప్ ఈక్విటీ

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో తెలంగాణ రాజధాని హైదరాబాద్ టాప్-5వ ర్యాంకులో నిలిచింది. ఈ మేరకు 2023 సంవత్సరానికి గానూ ప్రముఖ బ్రిటిష్ › 8వ పేజీలో

# పోలీసు స్థలాలపై సర్కారు కన్ను

- నగరం నడిబొడ్డున ఆర్మ్‌డ్ రిజర్వు ఫోర్స్ హెడ్ క్వార్టర్స్
- ఫోర్త్ సిటీ అభివృద్ధి పేరుతో అక్కడికి తరలించే యోచన
- ఆపై అభివృద్ధి పేరిట ప్రైవేటుకు భూముల ధారాదత్తం!

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): పోలీసు స్థలాలపై రేవంత్ సర్కారు కన్ను పడింది. నగరం నడిబొడ్డు నుంచి ఆర్మ్‌డ్ రిజర్వు ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌ను తరలించే ప్రయత్నం జరుగుతున్నదన్న వార్తలు వినిపిస్తున్నాయి. గోషా మహల్‌లోని పోలీస్ స్టేడియాన్ని ఉస్మానియా దవాఖాన కోసం తీసుకుంటున్నట్టు ప్రకటించిన ప్రభుత్వం, ప్రజా ప్రయోజనాలను బూచిగా చూపి మిగతా స్థలాలను కూడా తీసుకునేందుకు స్కెచ్ వేస్తున్నట్టు తెలిసింది. అంబర్‌పేటలో సిటీ పోలీసులకు సంబంధించిన సుమారు 200 ఎకరాలు, పాతబస్తీలోని పేట్లబురుజులో ఉన్న సిటీ ఆర్మ్‌డ్ రిజర్వు(కార్) హెడ్ క్వార్టర్స్‌కు సంబంధించిన సుమారు 40 ఎకరాలకుపైగా ఉన్న స్థలాలను కూడా ఖాళీ చేయించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. ఫోర్త్ సిటీ అభివృద్ధి పేరిట వీటన్నింటినీ అక్కడికి తరలించి, నగరంలోని ఈ › 7వ పేజీలో


